

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 10 మే 2025 పేజీలు : 04


# సూర్య చంద్రులు ఉన్నంత వరకు మురళీ త్యాగం మరువలేము

- దేశం కోసం ప్రాణాలు విడిచిన వీర జవాన్ మురళీ కుటుంబానికి అండగా ఉంటాం.- జవాన్ తల్లిదండ్రులకు పరామర్శ
- కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ బంధువులు.- భావోద్వేగానికి గురై కంటతడిపెట్టి మంత్రి సవిత.
- సొంతంగా రూ.5 లక్షల అందజేత.- గోరంట్లలో మురళీ నాయక్ విగ్రహం ఏర్పాటు.
- పాకిస్తాన్ తో జరుగుతున్న ధర్మయుద్ధంలో మనదే గెలుపు...మంత్రి సవిత
- వీర జవాన్ తల్లిదండ్రులను ఫోన్ లో పరామర్శించిన సీఎం చంద్రబాబు.



యుద్ధంలో మృతి చెందిన జవాన్ మురళి (ఫైల్ ఫోటో)



**గోరంట్ల మే 9 ప్రభాత వార్త**

ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గోరంట్ల మండల కేంద్రంలో మురళీ నాయక్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లి తాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. విషయం తెలుసుకున్న వెంటనే కల్లితాండ గ్రామానికి వెళ్లి మురళీ నాయక్ తల్లిదండ్రులను మంత్రి శుక్రవారం పరామర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయిని చూసి మంత్రి భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. తేరుకున్నాక మురళీ నాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. ప్రభుత్వంతో పాటు దేశమంతా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. తమ ఏకైక బిడ్డ యుద్ధంలో వీర మరణం చెందడంతో మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయి కడుపు కోత వర్ణాతీతమన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ ను సూర్య చంద్రులు ఉన్నంత వరకూ గుర్తించుకుంటామన్నారు. మురళీ ప్రాణ త్యాగం వృథా కానివ్వబోమని, మిగతా 4 లో...



వీరమరణం పొందిన మురళి కి నివాళులు అర్పిస్తున్న మంత్రి.

# హంద్రీ నీవా కాలువ విస్తరణ పనులు పరిశీలించిన సీఎం చంద్రబాబు

- కాలువ లో అధికారులను వెంటబెట్టుకుని తిరిగారు - డ్రోన్లతో కాలవ విస్తరణ పనులు పరిశీలించారు
- నాణ్యతగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సీఎం ఆదేశం









**అనంతపురం, మే 9, ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనలో కొద్దిసేపు అధికారులకు గుండెల్లో రైలు పరిగెత్తించారు.. ప్రజా ప్రతినిధులు కూడా లేకుండా హంద్రీ నీవా ఎస్.ఈ స్వరూప్ కుమార్ ను పక్కన పెట్టుకొని కాలవ వెడల్ పనులను సీఎం పరిశీలించడం, ప్రత్యేకంగా వివరాలు తెలుసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సాంకేతిక నిపుణులతో డ్రోన్ల సహాయంతో కూడా కాలవ విస్తరణ పనులు స్వయంగా తెలుసుకుని సీఎం వారితో మాట్లాడడం గమనించదగ్గ విషయం.. కొద్దిసేపు జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, తదితర ఎమ్మెల్యేలు కలిసి హంద్రీ నీవా విస్తరణ పనులను సమీక్షించారు.. తనదైన శైలిలో సి ఎం చంద్రబాబు కాలువ పనులను పరిశీలించడం ప్రత్యేకంగా చెప్పవచ్చును.. ఈ సందర్భంగా అధికారులు సీఎంకు ఏం చెప్పారు .. సీఎం వాళ్ళకి ఏం చెప్పాడు అన్నది తెలియాల్సి ఉంది. అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గం, చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. హంద్రీనీవా మిగతా 3 లో...

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం





ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్, ఎస్పి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు

**శ్రీసత్యసాయిజిల్లా , మే 9, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీసత్యసాయి జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా శుక్రవారం పుట్టపర్తి విమానాశ్రయం చేరుకోవడంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 12:00 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ అధికారులు అనధికారులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఘన స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్, మంత్రివర్యులు టీజీ.భరత్, హిందూపురం ఎంపీ పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యేలు పుట్టపర్తి పల్లె సింధూర రెడ్డి, మడకశిర ఎం.ఎస్.రాజు, కదిరి కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల్ల తిప్పే స్వామి, మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎస్పి వి.రత్న, ఆర్డీవో సువర్ణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంజనప్ప, తెదేపా రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఎస్సి కార్పోరేష్



డైరెక్టర్ బేకరీ గంగాధర్, వివిధ పార్టీ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సిఎంను ఒప్పించి బిటిపి ప్రాజెక్టును చేపట్టాలని మంత్రిని కోరిన ఎంఎల్ఏ అమిలినేని



మంత్రి రామానాయుడుకు స్వాగతం పలుకుతున్న టిడిపి నేతలు

**అనంతపురం, మే 9 ప్రభాత వార్త బ్యూరో**

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయపురం వద్ద శుక్రవారం హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు విచ్చేసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడును కళ్యాణ్దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్‌లు గుంతకల్లు రైల్వే గెస్ట్ హౌస్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మినారాయణ, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మిదేవి, రమేష్, మండల పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, ధనుంజయ, మాజీ జడ్పీటీసీలు గురుప్రసాద్, కొల్లాపురప్ప, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, మాజీ సర్పంచ్ రాఘవేంద్ర బాబు తదితరులు రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడుకు ఘనంగా స్వాతం పలికిన వారిలో ఉన్నారు. కళ్యాణదుర్గం జీవనాడి అయిన బీటీపీ ప్రాజెక్ట్ పనులు కూడా త్వరితగతిన పునఃప్రారంభించి కళ్యాణదుర్గం ప్రాంత రైతులను ఆదుకోవాలని ఇదే విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పనులు ప్రారంభించేలా చూడాలని మంత్రి నిమ్మల రామానాయుడుకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఇతర టీడీపీ నాయకులు విన్నవించారు.

# జేసీ అస్మిత్ కు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలన్న సీఎం చంద్రబాబు

- జేసీ ప్రభాకర్ సీఎం మధ్య ఆసక్తికర చర్చ - సీఎంకు వెండి పళ్లెంను బహుకరించిన జెసి





సీఎంకు వెండి పళ్ళెం బహుకరిస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి, జేసీ అస్మిత్ రెడ్డిలు , మంత్రి నిమ్మల రామానాయుడు ఆప్యాయంగా కలుసుకున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

**అనంతపురం, మే 9, (ప్రభాతవార్త బ్యూరో)**

రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శుక్రవారం అనంతపురంజిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఒకఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం చాయాపురం గ్రామం వద్ద హంద్రీనీవా ప్రధాన కాలవ విస్తరణ పనులు పరిశీలించేందుకు ముఖ్య మంత్రి వచ్చారు. ఈ సందర్భంగా ఛాయాపురం లో ఏర్పాటుచేసిన హెలిపాడ్‌లో సీఎంకు పలువురు జిల్లా నేతలు స్వాగతం పలికే సమయంలో తాడపత్రి మాజీ ఎమ్మెల్యే అయిన తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, ప్రస్తుత తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిలు సీఎంకు వెండి పళ్లెం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎవరు చేయని విధంగా వినూత్న రీతిలో ముఖ్య నేతలకు వెండి పళ్లెం బహూకరించడం జెసి ప్రభాకర్ రెడ్డి తరచూ చేస్తుంటారు. అందులో భాగంగా సీఎం పర్యటనలో జెసి ప్రభాకర్ రెడ్డి, ఆయన కుమారుడు కలిశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా జేసీ ప్రభాకర్ రెడ్డితో మాట్లాడుతూ ఇక జేసీ అస్మిత్ కు ఫ్రీ హ్యాండ్ ఇవ్వకూడదా అంటూ నవ్వుతూ ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు అస్మితే చూసుకుంటున్నారు నేను కూడా మిమ్మల్ని కలుద్దామని వచ్చానంటూ తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సీఎంతో వ్యాఖ్యానించినట్లు సమాచారం. మున్సిపల్ చైర్మన్ హోదాలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇక్కడికి వచ్చాడంటూ ఓ టిడిపి నేత సీఎంతో అన్నట్లు తెలియ వచ్చింది. సీఎం వ్యాఖ్యలతో తండ్రి కొడుకులు నవ్వుకున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి లు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై వేరువేరుగా సీఎంకు వినతి పత్రాలు సమర్పించారు.. అదేవిధంగా హెలిపాడు వద్ద రాష్ట్ర జన వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడును తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆప్యాయంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రవీంద్రారెడ్డి, రాయల్ మురళి తదితరులు ఉన్నారు.

# అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో మూడవ స్థానానికి వచ్చేలా ప్రణాళిక వేసుకుని పని చేయాలి

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం





అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు.. సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు

**వజ్రకరూరు,మే 09 :(ప్రభాతవార్త)**

అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో మూడవ స్థానానికి వచ్చేలా ప్రణాళిక వేసుకుని పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గురువారం సాయంత్రం వజ్రకరూర్ మండలం, ఛాయాపురం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి ( హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలించి అనంతరం ప్రజా వేదిక కార్యక్రమం అనంతరం హెలిప్యాడ్ వద్ద ఆర్టికల్చర్, ఏపీఎంఐపి, డ్వామా, గ్రౌండ్ వాటర్, అగ్రికల్చర్, డిఆర్డిఏ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, పిఆర్ ఎస్ఈ తదితర జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు... ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుగా తెలుగు జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ.. ఇరిగేషన్ కు సంబంధించి డ్రోన్స్ ను భిన్నమైన టైమ్స్ లో డిఫరెంట్ లేయర్స్ పెట్టుకొని, ప్రతిరోజు ఒక పని పెట్టుకొని రోజుకు ఎంత పనికి వినియోగించాము అనేది చూసుకోవాలన్నారు. మాన్యువల్ కి, డ్రోన్ వినియోగించడానికి తేడా ఉందో లేదో అని చూసుకోవాలన్నారు. ఐటీ టీం ద్వారా వీటిని ఎలా వినియోగించాలో తెలుసుకోవాలన్నారు. సాంకేతికను ఉపయోగించి డ్రోన్స్ పెట్టి రోజువారి ఒక పని అనుకొని బ్రేకప్ చేసి పీరియాడికల్ గా డ్రోన్స్ చెకప్ చేసుకుంటే మీకు ఒక అవగాహన వస్తుందన్నారు. కాబట్టి ఆ పని అనుకున్న సమయంలో అవుతుందా కాదా అని అంచనా వేసి దానిని బట్టి కాంట్రాక్టర్, సర్వీస్ ప్రొవైడర్ ని ముందుకు మిగతా 4 లో...

# అన్నం పెట్టిన వాడే దేవుడు నమ్మకం కలిగించే వాడు నాయకుడు

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**వజ్రకరూరు మే 9 ప్రభాతవార్త**

అన్నం పెట్టిన వాడే దేవుడని నమ్మకం కలిగించే వాడే నాయకుడని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మండలంలోని ఛాయాపురం గ్రామంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులను పరిశీలించారు అనంతరం ఆయన ప్రజా వేదికకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముందుగా యుద్ధంలో విరోచితంగా పోరాడుతున్న సైనిక పటలానికి ఆ యుద్ధాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి సెల్యూట్ చేసి సభలోని వారందరి చేత బోలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ విషయంలో ఇజ్రాయిల్ మిగతా 4 లో...




సభలో ప్రసంగిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి కేశవ్

## దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసిన తెలుగు జవాన్ మురళీనాయక్ త్యాగం మరువలేనిది

### - హోంమంత్రి వంగలపూడి అనిత

**అనంతపురం, మే 9 ప్రభాతవార్త బ్యూరో**



రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగల పూడి అనిత ఫైల్‌ఫోటో

శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాడకు చెందిన జవాన్ మురళీనాయక్ యుద్ధభూమిలో మరణించారన్న వార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత పేర్కొన్నారు. జవాన్ మురళీ నాయక్ మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. అమర జవాన్ మురళీనాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. జవాన్ మురళీనాయక్ కుటుంబానికి అండగా ఉంటాం ఉంటామని ఆమె తెలియజేశారు.


నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న

వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



కె.నల్లపరెడ్డి
లోలూరు
శింగనమల మండలం

కె.భాగ్యలక్ష్మి, సర్పంచు
లోలూరు గ్రామ పంచాయతీ
శింగనమల మండలం

నరసింహారెడ్డి
పంచాయతీ కార్యదర్శి
శింగనమల మండలం

## వీర జవాన్లకు నివాళి




కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు.

**హిందూపురం టౌన్ మే 09 ప్రభాతవార్త**

భారతదేశం పాకిస్తాన్ ల మధ్య జరిగిన యుద్ధంలో సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తండాకు చెందిన శ్రీరామ్ నాయక్ కుమారుడు మురళి నాయక్ దేశం కోసం వీరమరణం పొందడంపై శుక్రవారం హిందూపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించి జవాన్లకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజన్నప్ప, హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ లు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి దేశ ప్రజలందరూ అండగా ఉన్నారని ఆ కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. మురళి నాయక్ వీరమరణం దేశానికి ఎంతో గర్వకారణమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మానవాహారంగా ఏర్పడి అంబేద్కర్ సర్కిల్ నుండి సద్భవన కూడలి వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షా శిబిరం...

**డి.హీరేహాళ్, మే 09 ప్రభాతవార్త:**

డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని దివంగత పారిశ్రామిక వేత్త ఇబ్రహీం సాహెబ్ జయంతి సందర్భంగా వారి స్వగృహం ఆవరణలో సోమవారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల వైకాపా సీనియర్ నాయకుడు సింగాడి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమం ఇబ్రహీం సాహెబ్ ఫౌండేషన్ అధ్యక్షులు హెచ్.ఈ దాదాఖలందర్, కర్ణాటక బళ్లారి పట్టణానికి చెందిన డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రిల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. దివంగత పారిశ్రామిక వేత్త ఇబ్రహీం సాహెబ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని అందులో బాగంగా ఈసారి ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు డాక్టర్ నెవిల్లేహల్ దాదాపీర, పరప్పనపర్ మహేష్, కే.బాబు, కదూర్‌రెడ్డేన్ పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు.

## వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు

**డి.హీరేహాళ్, మే 09 ప్రభాతవార్త:**



నూతన దంపతులతో వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు నాయకుల మలకన్న వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని గోసాబావి వద్ద వెలసిన వినాయక బృందావనం కళ్యాణ మండపంలో జరిగిన మల్లెల వారి పిలుపుమేరకు ఆ సంక్షేమ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు, మిత్రులతో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. చంటి ఆహ్వానం మేరకు పెళ్లి కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు కీర్తన, సురేష్‌లను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని, ఎలాంటి మనస్పర్థలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒక్కటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు సిద్దలింగప్ప, తిప్పేస్వామి, శ్రీనివాసులు, హనుమంతు, రుద్ర, పాలయ్య పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపిపి

**డి.హీరేహాళ్, మే 09 ప్రభాతవార్త:**



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎంపిపి పవిత్ర వన్నూరుస్వామి

డి.హీరేహాళ్ మండల పరిధి లోని మల్లికేతి గ్రామానికి చెందిన బోయ దుర్గన్న కుమారుడు దేవరాజ్ చంద్రకళ వివాహానికి ఎంపిపి పవిత్ర వన్నూరు స్వామిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బోయదుర్గన్న ఆహ్వానంమేరకు వారు వివాహానికిహాజరై నూతన దంపతులను దీవించారు. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆనందంగా మీ దాంపత్య జీవితం కొనసాగాలని వారు వధూవరులకుసూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచు లు పార్వతి మల్లికార్జున, పెద్ద ఆంజినేయ,చిన్న ఆంజినేయ, అప్పన్నరెడ్డి, జంబన్న, హనుమంతరాయ, వండ్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విద్యార్థినీల ప్రతిభ..

**కంబదూరు, మే 09, ప్రభాతవార్త**




నవ్యవ, గౌతమి

మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినీలు శుక్రవారం విడుదలైన అంబేద్కర్ గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రత్యేక ప్రతిభ చాటారు. 50 మార్కులకు పరీక్ష నిర్వహించగా నవ్య 44 మార్కులు, స్టేట్ ర్యాంక్ (205), గౌతమి 43 మార్కులు స్టేట్ ర్యాంకు (268) సంపాదించి ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి ఉపాధ్యాయులు లక్ష్మి, హనుమంతుడు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినీలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సెల్ ఫోన్ రిపేరీలో ఉచిత శిక్షణ

### ఎంపీడీవో ప్రభాకర్ నాయక్

**గుత్తి, మే 9 ప్రభాతవార్త**

రూడ్ సెట్ అద్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచితంగా సెల్ ఫోన్ రిపేరీలో శిక్షణ ఇస్తున్నట్లు ఎంపీడీవో ప్రభాకర్ నాయక్ తెలిపారు. ఈనెల 15 నుండి వచ్చే నెల 13 వరకు ఈ శిక్షణ జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు తమ దరఖాస్తులను అనంతపురంలో సమర్పించాలన్నారు. వారికి ఉచిత భోజనం, సౌకర్యం కల్పిస్తారని ఆయన తెలిపారు.

## మెగా డీఎస్సీ ఆన్లైన్ ఉచిత కోచింగ్‌కు 15 లోపు దరఖాస్తు చేసుకోండి.

**లేపాక్షి, మే 09 ప్రభాతవార్త:**

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ పరీక్షలకు ఆన్లైన్ లో ఉచిత శిక్షణకు ఈనెల 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని సత్యసాయి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిక అధికారిణి నిర్మల జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ లో అర్హత సాధించిన శ్రీ సత్య సాయి జిల్లా వాసులు మాత్రమే ఉచిత ఆన్లైన్ శిక్షణకు అర్హులన్నారు. వెనుకబడిన తరగతులు, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతోపాటు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ మార్కుల జాబితాలు జతపరచాలని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ఆన్లైన్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునేవారు టెట్ మార్కుల జాబితా, నేటివిటీ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు ఈనెల 15లోపు శ్రీ సత్యసాయి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిక కార్యాలయములో దరఖాస్తు పత్రాలను అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 939214 1545 సెల్ ఫోన్ నెంబర్‌కు ఫోన్ ద్వారా గాని, నేరుగా గాని కార్యాలయ సమయములో సంప్రదించాలని అధికారిణి నిర్మల జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎంపీడీవోగా సూర్యనారాయణ బాధ్యతలు స్వీకరణ..

**కంబదూరు, మే 09, ప్రభాతవార్త**



బాధ్యతలను స్వీకరిస్తున్న దృశ్యం

కంబదూరు మండలం నూతన ఎంపీడీవోగా సూర్యనారాయణ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇంచార్జ ఎంపీడీవో గా ఉన్న గూడన్న నుంచి ఆయన బాధ్యతలను తీసుకున్నారు. కర్నూలు జిల్లా దేవరకొండ మండలంలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తూ పదోన్నతి పొంది ,ఆయన కంబదూరుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవోకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ మండలాభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు.

## గర్భవతులకు వైద్య పరీక్షలు

### లేపాక్షి ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో అన్నదానం

**లేపాక్షి , మే 09 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం గర్భవతులకు డాక్టర్ వెంకటచిరంజీవి ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలకు డాక్టర్ పలు సూచనలు,సలహాలు అందజేశారు పౌష్టి కాహారంతోనే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని పేర్కొన్నారు. వైద్య పరీక్షలు అనంతరం లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ మిత్రమండలి సభ్యులు గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్వో సుబ్రమణ్యం, వైద్య సిబ్బంది, రమానందన్ మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన మున్సిపల్ ఛైర్‌పర్సన్

**రాయదుర్గం, మే 09 ప్రభాతవార్త:**



సచివాలయంను తనిఖీ నిర్వహిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్

పట్టణంలోని 22వ వార్డు తదితర వార్డులో ఉన్న సచివాలయాలను శుక్రవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సచివాలయ అధికారులతో పలు విషయాలపై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ఉన్న వార్డుల సమస్యలను ఎప్పటికప్పుడు సచివాలయ సిబ్బంది పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం ప్రధాన కాలువలో పూడికతీత పనులను ఆమె పరిశీలించారు. ప్రధాన కాలువలో నిలువ ఉన్న పూడికతీతను వెంటనే పూర్తిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకుడు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు శిక్షణ ఇవ్వాలి

### ఎన్ జి రంగా విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు శివ నారాయణ సూచన



కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, మే 9 ప్రభాతవార్త:**

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలతోపాటు రైతులకుసూచనలు ఇవ్వాలని ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ శివ నారాయణ సూచించారు. శుక్రవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఆయన సందర్శించి శాస్త్రవేత్తలకు పంటల సాగుపై దిశానిర్దేశంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసారాలకు అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని సూచించారు. రైతులకు భూసార, నీటి పరీక్షలు చేయించుకునేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులలో అవగాహన పెంచాలన్నారు. భూ సారాలకు అనుగుణంగా పంటల సాగును రైతులకు సూచించాలన్నారు. వ్యవసాయంలో పెట్టుబడులను తగ్గించి లాభసాటిగా మార్చేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పంటల సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవన ఇరువులను ఉపయోగించి, భూసారాన్ని పెంపొందించుకోవడంలో రైతులను చైతన్యవంతం చేయాలన్నారు. రైతులకు విత్తనం కొనుగోలు నుండి విక్రయం ద్వారా అవసరమైన అన్ని సేవలను అందించాలని శాస్త్రవేత్తలకు సూచించారు. అలాగే పంటల సాగులో చీడపీడల నివారణకు రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, అవగాహన పెంచాలన్నారు. అనంతరం షెడ్యూలు కులాల ప్రణాళికలో భాగంగా రైతులకు టార్పాలిన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ చంద్రాయుడు, శాస్త్రవేత్తలు బాలాజీ నాయక్, యుగంధర్, మల్లికార్జున హరిణి, శిరీష పాల్గొన్నారు.



లబ్ధిదారులకు తార్పాలిన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన దృశ్యమాలిక










## శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యాలు








## మంత్రి రామానాయుడు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని : టీడీపీ నాయకులు

అనంతపురం, మే 9 ప్రభాత వార్త బ్యూరో

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయపురం వద్ద శుక్ర వారం హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు విచ్చేసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కళ్యాణ్‌దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయ రామ్‌లు గుంతకల్లు రైల్వే గెస్ట్ హౌస్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మె ల్యేలతో పాటు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారా యణ, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి, రమేష్, మండల పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, ధనుంజయ, మాజీ జడ్పీటీసీలు గురుప్ర సాద్, కొల్లాపురప్ప, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, మాజీ సర్పంచ్ రాఘవేంద్ర బాబు తదితరు లు రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడుకు ఘనంగా స్వాతం పలికిన వారిలో ఉన్నారు. కళ్యాణదుర్గం జీవనా డి అయిన బీటీపీ ప్రాజెక్ట్ పను లు కూడా త్వరితగతిన పునఃప్రా రంభించి కళ్యాణదుర్గం ప్రాంత రైతులను ఆదుకోవాలని ఇదే విషయం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుతో మా ట్లాడి పనులు ప్రారంభిం చేలా చూ డాలని మంత్రి నిమ్మల రామా నాయుడుకు కళ్యాణదుర్గం ఎమ్మె ల్యే అమిలినేని సురే ంద్ర బాబు ఇతర టీడీపీ నాయ కులు విన్నవించారు.



మంత్రి రామానాయుడుకు స్వాగతం పలుకుతున్న టిడిపి నేతలు

## తాడిపత్రిలో వివాహ రిసెప్షన్‌కు హాజరైన నేతలు






టిడిపి నేత వేలూరు శ్రీనివాసులు కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్యేలు ఇతర నేతలు

అనంతపురం, మే 9 ప్రభాతవార్త బ్యూరో

తాడిపత్రి పట్టణంలోని బొజ్జయ్య కళ్యాణమండపంలో గురువారం రాత్రి జరిగిన టిడిపినేత వేలూరి శ్రీనివాసులు కుమార్తె డాక్టర్ చంద్రిక, మురళీ కృష్ణల వివాహ రిసెప్షన్‌కు పలువురు నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డితో పాటు మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, దగ్గుబాటి ప్రసాద్, తాడపత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ పేరం నాగిరెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్య దర్శి శ్రీధర్ చౌదరి, రవీంద్రారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి తదితరులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. రిసెప్షన్‌కు వచ్చిన అతిథులకు తాడపత్రి మున్సి పల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి స్వయంగా భోజనాలు వడ్డించడం విశేషం.

## హంద్రీనీవాను తాగునీటి ప్రాజెక్టుగా మార్చిన ఘనత మీది కాదా చంద్రబాబు
### - మాజీ మంత్రి సాకే శైలజానాథ్ విమర్శ

అనంతపురం సిటీ, మే 9 ప్రభాతవార్త

సాగు నీటి ప్రాజెక్టుగా వున్న హంద్రీనీవాను తాగునీటి ప్రాజెక్టుగా మార్చిన ఘనత మీది కాదా చంద్రబాబు అని మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త సాకే శైలజానాథ్ ప్రశ్నించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లా డుతూ.. హంద్రీనీవా పనుల పరిశీలనకోసమంటూ జిల్లాకు వచ్చిన చంద్రబా బునాయుడు పదేపదే గత అపద్దాలనే చెప్పారని విమర్శించారు. గతంలో హంద్రీనీవా ప్రాజెక్టుకు రెండు సార్లు శిలాఫలకాలు వేసిన చరిత్ర చంద్రబాబు నాయుడుకు ఉందన్నారు. అయితే హంద్రీనీవాకు నీరు ఏ విధంగా వచ్చాయో చెబితే బాగుంటుందని ఆయన సూచించారు. చంద్రబాబునాయుడు హంద్రీనీవాను పునాది రాళ్లకే పరిమితం చేస్తే దివంగత నేత వైఎస్ఆర్ హంద్రీనీవాను ప్రారంభించిజీడిపల్లి వరకు నీరును కూడా తీసుకొచ్చే దిశగా పనులను పూర్తి చేయించారన్నారు. అయితే చంద్రబాబునాయుడు హంద్రీ నీవాను తానే చేసినట్లు చెప్పుకోవడం హాస్యాస్ప దమని, వినేవారు ఉంటే హైదరాబాద్ కూడా తానేనిర్మించి నట్లుచెప్పుకుంటారని ఎద్దేవా చేశారు. జిల్లాలోని రైతాంగాన్ని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు. కోల్డు స్టోరేజీలు లేక మిర్చి రైతులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ఉరవకొండ ప్రాంతంలో కోల్ట్ స్టోరేజీ నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. అదే విధంగా 14 మంది ఎమ్మెల్యేలు, రెండుఎ ంపిలు జిల్లాకు ఇచ్చారని చెప్పుకుంటున్న చంద్రబాబు, జిల్లాకు ఎంతో చేయాలన్నారు. గతంలో మా ప్రాంతం నుంచి తీసుకెళ్లిన ఎయిమ్స్‌ను తిరిగి ఏర్పాటు చేయాలన్నారు. దేశం లోనే అ త్యల్ప వర్షపా తానికి నిల యమైన అనంత పురం జిల్లా రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మరో నెలలో ఖరీఫ్ ప్రారంభం అవుతుందని, ఖరీఫ్‌లకు నీరు ఇస్తానని చెబుతున్న చంద్రబాబు ఆచరణలో ఏ విధంగాసాధ్యం అవుతుందో చెప్పాల న్నారు. 11 నెలల పాలనలోనే రూ.1.40లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజలకు ఇందులో ఏ మిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా చంద్రబాబునా యుడు అసత్యాలు మాని జిల్లా ప్రజలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కశ్మీర్‌లో పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్దంలో కశ్మీర్‌లో వీర మరణం పొందిన జిల్లా వాసి మురళీ నాయక్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాసటగా నిలవాలని ఆయన కోరా రు. సమావేశంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర, పార్టీ నాయకులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి శైలజానాథ్

## తెలుగు జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని ఫోన్‌లో ఓదార్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అనంతపురం, మే 09 :(ప్రభాతవార్త బ్యూరో)

దేశ సేవలో ప్రాణాలర్పించిన శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పుడగుండ్లతండా గ్రామానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

మురళి నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామ్ నాయక్‌లతో ముఖ్యమంత్రి ఫోన్‌లో మాట్లాడి తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు.

25 ఏళ్ల చిన్న వయసులోనే మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన మురళి త్యాగాన్ని దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని ఆయన మృతుని కుటుంబానికి హామీ ఇచ్చారు. ధైర్యవంతుడైన కొడుకును కోల్పోయిన బాధను ఏ మాటలు తగ్గించలేవని అంగీకరిస్తూనే, ఈ క్లిష్ట సమయంలో తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరారు.

## ముత్తువకుంట్ల లో సీతారాముల విగ్రహాల ప్రతిష్టాపన
### పూజలో పాల్గొన్న పరిటాల సునీత, శ్రీరామ్

కనగానపల్లి మే 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముత్తవకుంట్ల గ్రామంలో శుక్రవారం శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధర్మవరం నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. వీరికి గ్రామస్థులు, ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం విగ్రహప్రతిష్టాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. ఇందులో 60లక్షల రూపాయలు దేవాదాయశాఖ నిధులు, మరో 15లక్షలు దాతలు అందించారు. శ్రీ సీతా,రామ,లక్ష్మణ, ఆంజనేయ సమేత విగ్రహాల తో పాటు జయ, విజయుల విగ్రహాల ఏర్పాటుకు పరిటాల కుటుంబం సహకారం అందిం చింది. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ యా తం పోతులయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ స్తులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న పరిటాల సునీత, శ్రీ రామ్ లు

## అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో మూడవ స్థానానికి వచ్చేలా ప్రణాళిక వేసుకుని పని చేయాలి

( మొదటి పేజీ తరువాయి ) తీసుకెళ్ళేలా చేయాలన్నారు. అనుకున్న తేదీకన్నా ఒక రోజు ముందే పని పూర్తి అయ్యే విధంగా ఉండాలన్నారు. ఇక్కడ ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిసి సమన్వయం చేసుకొని విజన్ 2047 కి సంబంధించి స్వర్ణాంధ్రప్రదేశ్ లో భాగంగా వారు తమ నియోజకవర్గాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవచ్చో అవగాహన వస్తుందన్నారు. ప్రాధాన్యత క్రమంలో ఏది ఎప్పుడు చేయాలనేది చూసుకోవాలని, ఆర్థిక పరంగానే కాకుండా మాములుగా అయ్యే పనులు చాలా ఉన్నాయని, వాటన్నింటినీ పూర్తిచేస్తే మంచి పేరు వస్తుందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ బంగారు కుటుంబంకు సంబంధించి దత్తత తీసుకోవాలని, ఏఏ గ్రామాలు ఎక్కడెక్కడ ఉన్నాయో చూసుకోవాలని, ఆ లబ్ధిదారులను గుర్తించి దత్తత తీసుకోవాలన్నారు. ఇందుకోసం నియోజకవర్గం స్థాయిలో ఐదు మంది అధికారులను నియమిస్తున్నామని, జిల్లాలో ఉత్తమ అధికారిని స్పెషల్ అధికారిగా నియమిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పదివేల కిలోమీటర్లకుగాను 1,50,000 కోట్లు రోడ్ల నిర్మాణం కోసం ఖర్చు పెడుతున్నామన్నారు. రాష్ట్ర రహదారులను, పంచాయతీ రహదారులను కూడా అభివృద్ధి చేస్తామని, హైవే రోడ్లను పూర్తిగా ఔట్ సోర్సింగ్ కు ఇస్తామన్నారు. ప్రభుత్వం సమన్వయం చేసుకొని వాటిని నిర్వహణ ఉంటుందన్నారు. అవకాశాలను ఉపయోగించుకొని సక్రమంగా ప్రణాళిక వేయగలిగితే ఉద్యాన రంగంలో పురోగతిని సాధించవచ్చని, పౌల్ట్రీ రంగం తక్కువ ఉందని, పరిశ్రమ రంగాన్ని, సర్వీస్ సెక్టార్ కు సంబంధించి అభివృద్ధి చేయాలన్నారు. అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో మూడవ స్థానానికి వచ్చేలా ప్రణాళిక వేసుకుని పని చేయాలన్నారు. జిల్లాలో అన్ని చెరువులకు నీరందించగలిగితే భూగర్భజలాలు పెరుగుతాయని, ఇందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు... ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జల వనరుల శాఖ సెక్రెటరీ సాయిప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్టికల్చర్, ఏపీఎంఐపి, డ్వామా, గ్రౌండ్ వాటర్, అగ్రికల్చర్, డిఆర్డిఏ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, పిఆర్ ఎస్ఈ, తదితర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## సూర్య చంద్రులు ఉన్నంత వరకు మురళి త్యాగం మరువలేము

( మొదటి పేజీ తరువాయి ) శత్రువును చిత్తుగా ఓడించి తీరుతామని తెలిపారు. పాకిస్తాన్ జరుగుతున్న ధర్మయుద్ధంలో కేంద్ర ప్రభుత్వానికి, సైనికులకు రాజకీయాలకతీతంటా అండగా ఉండాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**గోరంట్ల లో మురళి నాయక్ విగ్రహం ఏర్పాటు చేస్తాం..**

ధర్మం కోసం జరుగుతున్న పోరాటంలో మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. వీర జవాన్ తల్లిదండ్రులు విషాదంలో ఉన్నా తమ బిడ్డ దేశం కోసం ప్రాణాలు అర్పించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తాను కూడా సొంతంగా రూ.5 లక్షలు చెక్కు ను అందజేసి నట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ నాయక్ ధైర్య సాహసాలు భవిష్యత్తు తరాలకు తెలియాలనే లక్ష్యంతో గోరంట్ల మండలం ప్రధాన సర్కిల్ లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయనును ్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.



చెక్కును అందజేస్తున్న మంత్రి సవిత.

**ఫోన్లో సీఎం చంద్రబాబు పరామర్శ..**

మురళీ నాయక్ తల్లిదండ్రులను సీఎం చంద్రబాబునాయుడు ఫోన్ లో పరామర్శించినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తోందని, అన్ని విధాలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చినట్లు వెల్లడించారు. మురళీ నాయక్ మృతదేహం శనివారం బెంగుళూరు నుంచి స్వగ్రామానికి వస్తుందని, ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్, టిడిపి మండల సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల శ్రీధర్, నాగే నాయక్, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, పచ్చ అశోక్, చింత భాస్కర్ రెడ్డి, చింత రామచంద్రారెడ్డి, జయరాం, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, పసుపులేటి శ్రీనివాసులు, షణ్ముఖ, లక్ష్మీ రామ్ నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, జనసేన నేత గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే కాలువల అభివృద్ధి

వజ్రకరూరు మే 9 ప్రభాతవార్త

జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. భారతదేశంలో గాలి, నీరు, నిప్పు, భూమి, ఆకాశం ఇవన్నీ కూడా పంచ భూతాలుగా చూస్తూ ఉంటామని, వాటిలో నీరు అనేది అత్యంత పవిత్రంగా మనందరం భావిస్తామన్నారు. ప్రపంచ చరిత్రలో ఎక్కడ నీరు ఉంటే అక్కడే నాగరికతలు కూడా వెళ్లి వెరిసిన విషయాన్ని కూడా మనందరికి తెలుస న్నారు. నీటి యొక్క ప్రాధాన్యతను గుర్తు పెట్టుకొని ఆరోజు అన్న నందమూరి తారక రామారావు దగ్గర నుండి ఈరోజు సీఎం చంద్రబాబు నాయుడు వరకు ఇరిగేషన్ కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చార న్నారు. 2014 2019 మధ్య 5 సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు ఇరిగేషన్ శాఖకు 72,000 కోట్లు ఇస్తే, తరువాత వచ్చినటువంటి ప్రభుత్వం 2019 2024 మధ్య ఐదు సంవత్సరాల్లో కేవ లం 22 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. గత ఐదు సంవత్సరాల పాలన ఎంత విధ్వంసానికి గురి చేసిందో అదే ఒక ఉదాహర ణగా చెప్పవచ్చన్నారు. 2014 19 లో రాయలసీమకు 12,441 కోట్లు ఇరిగేషన్ కు కేటాయిస్తే, వైఎస్సార్సీపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో బడ్జెట్ డబల్ పెరిగినా కూడా కేటాయించింది చూస్తే కేవలం 2,011 కోట్లు మాత్రమే మాత్రమే ఇచ్చి అడుగడుగునా రాయలసీమకి ద్రోహం చేశారన్నారు. ఆసియాలోనే హెచ్ఎన్ఎస్ఎల్ కెనాల్ అత్యంత పొడవైందన్నారు. 732 కిలోమీటర్ల దూరం హెచ్ఎన్ఎల్ఎస్ కెనాల్ ఉందని, కృష్ణ నది నుంచి నీటిని తీసుకొస్తున్నామని, ఇది ఒక జీవనాడి అని అన్నారు. 2014 19లో 5 వేల కోట్లతో పనులు చేపట్టేలా పరుగులు పెట్టించారని, గత ఐదేళ్లలో ఒక తట్ట మట్టి తీయకుండా, ఒక్క రూపాయి ఖర్చు కూడా చేయకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ మోటార్ బిల్లులు కూడా చెల్లిం చలేదని, తమ ప్రభుత్వం వచ్చాక చెల్లించామన్నారు. రాయలసీమకు ఎవరూ చేయని విధంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ద్రోహం చేసిందన్నారు. 3,800 కోట్ల రూపాయలు హెచ్ఎన్ఎస్ఎస్ కు నిధులు కేటాయించడం జరిగిందని, ఇది చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఆ వేసవికాలం లో కూడా రాష్ట్రంలో జీడిపల్లి, మైలవరం, చిత్రావతి, తదితర రిజర్వాయర్ల లో 50 శాతం నీరు నిండి ఉందన్నారు. ఒక సంవత్సరం మంచి వర్షం పడితే ప్రతి నీటి బొట్టుని నిల్వ చేసుకోవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ అనంతపురం జీవనాడి హంద్రీనీవా కాలువ వెడల్పు అన్నారు. గతంలో ఫేజ్ వన్ లో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రారంభించారని, ప్రస్తుతం వాటికి రెట్టింపు నీటిని తీసుకొచ్చేలా కాలువ వెడల్పు పనులు చేపట్టడం జరుగుతోం దన్నారు. తద్వారా రైతుల సిరిసంపదలు పెంచేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. జీరో పావర్టీ పి4 బంగారు కుటుంబం మార్గదర్శి కార్య క్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపె ట్టా రని, అందులో భాగంగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శకులు వారికి విద్యా, వైద్యం, ఇతర సదుపాయాలు అందించి సమాజంలో ఆర్థిక అసమానతలను రూపుమాపేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడుచే జిల్లా కాఫీ టేబుల్ బుక్ ని ఆవిష్కరించారు. అనంతరం మార్గదర్శకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి సన్మానం చేశారు. ఆ బంగారు కుటుంబం లబ్ధిదారులైన పార్వతీ w/o బాలును ఆ సిప్లాం డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి అనంతయ్య దత్తత తీసుకున్నారు. అలాగే రెండవ లబ్ధిదా రులైన బోయ ధనలక్ష్మి w/o తిరుమలేశులను సుజలాన్ ప్రైవేటు లిమిటెడ్ ఏజీఎం లక్ష్మీనారాయణ మహాపాత్ర దత్తత తీసుకున్నారు. మార్గాదర్శులను రాష్ట్ర ముఖ్యమంత్రి అభినందించారు. మరింత మంది మార్గాదర్శులు బంగారు కుటుంబం లబ్ధిదారులను దత్తత తీసుకున్నందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో 96 బంగారు కుటుంబాలు ఉన్నాయని వాటిని దత్తత తీసుకునేలా తీసుకుంటామన్నారు. ఛాయాపురం గ్రామంలో మిగిలి ఉన్న సీసీ రోడ్లు, డ్రైన్స్ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటా చెత్త సేకరణ చేపట్టాలని, సక్రమంగా చేపట్టకపోతే చర్యలు తీసుకుంటావ న్నారు. ఈ సందర్భంగా ఛాయాపురం గ్రామపంచాయతీ సెక్రెటరీ రామయ్య గ్రామ ఎకనామిక్ రిపోర్టుని వివరించారు.

..ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, ఆర్డీఓలు కేశవ నాయుడు, శ్రీనివాస్, వసంత బాబు, హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ నాగరాజు, ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు




సభలో ప్రసంగిస్తున్న నీటి పాద శాఖ మంత్రి రామానాయుడు

## సత్య సాయి బాబా జయంతోత్సవాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయండి
### ముఖ్యమంత్రినీ కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, మే 09, ప్రభాతవార్త

పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100 వ జయంతోత్సవాల సందర్భంగా అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి ప్రత్యేకంగా విన్నవించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం పంచాయతీలో హంద్రీ నీవా సుజల స్రవంతి పనుల పరిశీలన, కాలువ వెడల్పు ప్రారంభో త్సవ కార్యక్రమానికి శుక్రవారం సత్యసాయి విమానాశ్రయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు పుష్ప గుచ్చం అంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు పుట్టపర్తి నియోజకవర్గంలోని పలు అభి వృద్ధి పనులకు సంబంధిం చిన నిధులను మంజూరు చే యాలని ఎమ్మెల్యే వినతి పత్రా న్ని సమర్పించారు. సత్య సాయి 100వ జయంతో త్స వాల సందర్భంగా పలు అభి వృద్ధి పనులకు సుమారు రూ. 120 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ని యోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి పను లకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి కోరారు.ఈ విషయంపై ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించారు.



ముఖ్యమంత్రి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే సింధూర రెడ్డి

## నన్నే మోసం చేస్తాం అనుకుంటున్నారా

వజ్రకరూరు మే 9 ప్రభాతవార్త

మండలంలోని ఛాయపురం గ్రామానికి శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచ్చేసి కాలువ వెడల్పు పనులను పరిశీలించి అనం తరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికకు చేరుకొని సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ మీ గ్రామంలో ఇంటింటికి చెత్తను సేకరిస్తున్నారా అని అడిగారు. దీంట్లో గ్రామస్తులు లేదు అంటూ చేతులు ఎత్తి సమాధానం ఇచ్చారు. దీంతో ఎంపీడీవో రవి ప్రసాద్ ను. సెక్రటరీ సెక్రటరీ రామయ్యను సభ పైకి పిలిపించుకొని నన్నే మోసం చేస్తాం అనుకుంటున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యవేక్షించమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను ఆదేశించారు. మోసం చేయాలని చూస్తే సహించని అన్నారు తప్పుడు రిపోర్టులు ఇవ్వడం సరికాదు అన్నారు. పాత సీఎంను చూస్తారని పదేపదే చెప్తున్నాను జాగ్రత్తగా ఉండండి బి కేర్ ఫుల్ అంటూ వారిని హెచ్చరించారు.

**సార్ నా పెళ్లి కు సహాయం చేయండి** సభలో సీఎం ప్రసంగిస్తుండగా రాగులపాడు గ్రామానికి చెందిన యమునా అనే యువతి తనకు సహాయం చేయాలని వేడుకుంది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు కల్పించుకొని యువ తికి మైక్ ఇచ్చి సమస్యను చెప్పమన్నారు. మైకు తీసు క ున్న యువతి సమస్యను వివరిస్తూ తన తల్లిదండ్రులు చనిపోయారని పెద్దమ్మ పెద్దనా న్న జయమ్మ లక్ష్మీల వద్ద గుంటకల్లు గ్రామంలో నివసిస్తు న్నారని తెలిపింది . యువతికి వివాహం నిశ్చయమైందని అందుకు సహా యం చేయాలని వేడుకు ంది. రెండు లక్షల రూపా యలు ఆర్థిక శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్ సహాయం చేస్తారని ఆయనను కలవాలని సభా మూర్వకంగానే వారికి తెలి యజేశారు. దీంతో యువ తి కుటుంబ సభ్యులు ముఖ్య మంత్రికి ధన్యవాదాలు తెలిపారు




ఎంపీడీవో రవిప్రసాద్ సచివాలయ కార్యదర్శి రామయ్యను హెచ్చరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## యుద్ధంలో అమరుడైన వీర జవాన్ మురళీనాయక్ కు జోహార్లుఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, మే 09, ప్రభాతవార్త

పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్దంలో సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజవర్గం గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన జవాన్ మురళీ నా యక్ ఈరోజు దేశ రక్షంలో వీర మరణం పొందడం తీవ్ర వేదనను కలిగించినట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక యావత్ దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు.భారత్ ,పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈరోజు తెల్లవారుజామున జమ్మూ కాశ్మీర్ ప్రాంత ంలో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధం లో మన వీర జవాన్ ధైర్యసా హసాలు వెల కట్టలేని అన్నా రు. భారతీ యులందరి తరపు న ,పుట్టపర్తి నియోజక వర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు .మురళీ నా యక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, భారతీయులు ప్రతి ఒక్కరు ఆ కుటుం బానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్ర మం లో కూటమి పార్టీల నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే,మాజీ మంత్రి

## అన్నం పెట్టిన వాడే దేవుడు నమ్మకం కలిగించే వాడు నాయకుడు

( మొదటి పేజీ తరువాయి ) అమెరికా కన్నా ముందు వరుసలో ఉందన్నారు అటువంటి ఇజ్రాయిల్ కు 30 సంవత్సరాల క్రితమే అక్కడికి వెళ్లి అక్కడ టెక్నాలజీని అధ్యయనం చేయమని పంపించిన దార్శనికుడు చంద్రబాబు నాయుడు అన్నారు రాయలసీమ తలరాత మారాలన్న రాయలసీమలోని రైతుల జీవితాలలో వెలుగులు నిండాలన్న డ్రిప్ సేద్యం అవసరమని భావించి, డ్రిప్ వ్యవస్థను ఏర్పాటు చేయించిన ఘనత ఆయనదని కొనియాడారు నేడు దేశంలోనే డ్రిప్పును ఉపయోగిస్తున్న లో రాయలసీమ లో అనంతపురం జిల్లా రెండో స్థానంలో ఉందన్నారు గత ఐదు సంవత్సరాల పాలనలో డ్రిప్పును పడుకోబెట్టారన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్రిప్పును తిరిగి ప్రారంభించి అనంతపురం జిల్లాను దేశంలోనే రెండో స్థానంలో నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడు తగ్గుతుందన్నారు అందుకు కృషి చేసిన అధికార యంత్రంగాన్ని సభాపూర్వకంగా ఆయన అభినందించారు గొల్లపల్లి రిజర్వాయర్కు పుట్టినరోజు నాడే జిల్లాకు వచ్చిన చంద్రబాబు నాయుడు గారు శంకుస్థాపన చేసి మరో పుట్టినరోజుకి దానిని పూర్తి చేసి కియా వంటి ఫ్యాక్టరీని నెలకొల్పి యువతకు ఉద్యోగాలు కల్పించిన మహోన్నతుడని కొనియాడారు. మరోసారి పామిడికి వచ్చిన సందర్భంలో హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను ప్రారంభించాలని సంకల్పించి జిల్లా దాటే లోపుగా దానిని జీవో తెచ్చి2014 19 లలో హంద్రీనీవా సుజల స్రవంతి కాలువలో37 పనులను పూర్తి చేశారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కాలువ అభివృద్ధి పనులు పూర్తిగా పక్కనపెట్టి కనీసం కాలువలో గంపడు మట్టిని కూడా ఎత్తివేయలేదు అన్నారు.

**కాలువ ఏర్పాటుతో పంట పొలాలకు అధిక ధరలు –** కాలువ రాకముందు జయపురం గ్రామంలో ఎకరా ఐదు లక్షలు పలికే భూములు ప్రస్తుతం 20 లక్షలు పలుకుతున్నాయని ఆర్థిక శాఖ మంత్రి పైజామాల కేశవ అన్నారు కవులు సంవత్సరానికి ఎకరాకు 60 వేల రూపాయలు ఇస్తున్నారన్నారు రాయలసీమలో కవులు అరవై వేల రూపాయలకు చేయడం ఎక్కడైనా విన్నామా అని సభలోని వారిని అడిగారు. జిల్లా తలరాతను మార్చిన ఘనత చంద్రబాబుది అన్నారు పరిశ్రమలు నెలకొల్పిన పంట పొలాలకు. డ్రిప్ ఏర్పాటు చేసిన, కాలువలో నీరు పారిచిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు కు దక్కుతుందన్నారు. అటువంటి వ్యక్తికే ఓటు వేయాలన్నారు .అన్నం పెట్టిన వారికే అండగా నిలవాలన్నారు. కరువుతో నిత్యం పోరాడే వారికి దానితో పోరాడే ధైర్యము నమ్మకము ఇచ్చింది ముఖ్యమంత్రి అన్నారు. వందల వేల ఎకరాల దూరంలో ఉన్న పోలవరం నీటిని బనకచర్లకు తెచ్చి హంద్రీనీవా కాలువ ద్వారా రైతులకు నీరు అందిం చాలను కున్న సంకల్పం ఆయనదని, అపర భగీరథుడు అని కొనియాడారు .కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నారు.

**సమస్యను పరిష్కరించాలని వినతి..** ఉరవకొండ ప్రాంతంలో సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సభాపూర్వకంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు 33 34 36 ప్యాకేజీలలో నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలన్నారు ఆగిపోయిన డ్రిప్పు ఇరిగేషన్ పనులు ప్రారంభించారు కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించి రామ సాగరం బ్రిడ్జి నిర్మించి ఉరవకొండ ప్రాంతంలోకి టెక్స్టైల్ కంపెనీని ఏర్పాటు చేయాలన్నారు.